ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 30 | మార్చి | 2024
పేజీలు 8

# అక్రమ కట్టడాలు కూల్చివేత



పువ్వాడ ఉదయ్ నగర్‌లో ఉద్రిక్తత

సెంటర్ స్ప్రెడ్

## ఆదివాసీల..
# విప్పపూల సందడి..!

-వేకువజామునే పూల సేకరణకు అడవుల్లోకి ఆదివాసీలు
-గిరిజన గ్రామాల్లో విప్పపూల సువాసనలు



ప్రజాపక్షం/పినపాక
మండల వ్యాప్తంగా ప్రతి ఏడాది మార్చి నెలాఖరు నుండి ప్రారంభమయ్యే విప్ప పూల సీజన్ కావడంతో అడవుల్లో ఆదివాసీలు వేకువజామునే విప్ప చెట్ల కిందకు వెళ్లి పూలు ఏరుకునే పనుల్లో నిమఘ్నం కావడంతో అడవుల్లో ఆదివాసీల సందడి మొదలైంది. ప్రతి ఏడాది కాలం సీజన్లో జరిగే పూల సేకరణకు బుట్టలు, గంపలు, బస్తాలు, కావిళ్ళతో పిల్లా, పాపలతో కుటుంబాలు వారికి కేటాయించిన చెట్ల కింద పూలు ఏరుకుంటారు. విప్ప చెట్లు ఆకు రాల్చి మొగ్గ తొడుగుతున్న సమయం లోనే ఆదివాసీలంతా సమావేశమై వారి వారికి కేటాయించిన చెట్ల క్రింద ముళ్లపొదలు,ఆకులు చెత్తా చెదారాన్ని శుభ్రం చేసుకుంటారు. తెల్ల రంగుల్లో కనపడే పూలు మసక చీకట్లో నైనా పూలు కనపడే

మిగతా 2లో..

## బోస్ ఇప్పుడు
# మంచి వాడేనా..?

### నాటి ఆరోపణలు ఉపసంహరించుకుంటారా



ప్రజాపక్షం/ ఖమ్మం : ద్రోహి, అరాచకవాది, అక్రమ కేసులు బనాయించాడని గగ్గోలు పెట్టిన బిజెపి నేతలు ఇప్పుడు ఏమంటారు. మాజీ డిసిపి అత్తలూరి సుభాష్‌చంద్రబోస్ ఇప్పుడు మంచి వాడేనా ఆయన పై చేసిన ఆరోపణలు తప్పు అని అంగీకరిస్తారా అన్న ప్రశ్నలు ఖమ్మం ప్రజలు బిజెపి నేతల ముందు ఉంచుతున్నారు. సుభాష్‌చంద్రబోస్ అదనపు డిసిపిగా పనిచేసినప్పుడు నానా యాగి చేసిన బిజెపి నేతలు ఇప్పుడు ఆయనను సాదరంగా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి బిజెపి లోకి కండువ కప్పి ఆహ్వానించారు. బోస్ ఖమ్మంలో అదనపు డిసిపిగా విధులు నిర్వర్తిస్తున్నప్పుడు బిజెపి కార్యకర్త సాయిగణేష్ మృతికి కారణమయ్యాడని బిజెపి నేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. అప్పటి మంత్రికి ఏజెంటుగా

మిగతా 2లో..

# బెట్టింగ్ జోరు..!




ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ఐపిఎల్ క్రికెట్ బెట్టింగులు ఉమ్మడి జిల్లాలో జోరుగా సాగుతున్నాయి. బంతిబంతికి... షాట్‌షాట్‌కు బెట్టింగ్‌ల హవా కొనసాగుతోంది. వికెట్ పడితే ఇంత, ఎల్‌బి అయితే ఇంతా, ఫోర్ కొట్టిన, బంతిని నేరుగా గ్రౌండ్ అవతలికి పంపినా డబ్బు

మిగతా 2లో..

- ఉమ్మడి జిల్లాలో లక్షల్లో క్రికెట్ బెట్టింగ్‌లు
- ఆన్‌లైన్ ద్వారా ఆర్థిక లావాదేవీలు
- అప్పుల ఊబిలో కూరుకుపోతున్న పలువురు

# మట్కా దెబ్బకు.. చిత్తవుతున్న కుటుంబాలు..!



-వ్యసనంగా మారిన అలవాటు
-కొత్తగూడెంలో జోరుగా మట్కా

2లో

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

-పలు చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు





లోపలి పేజీల్లో

# ఆదివాసీల.. విప్పపూల సందడి..!





(మొదటిపేజీ తరువాయి)

విధంగా చెట్టు కింద శుభ్రం చేసుకుంటారు. ఈ విధంగా ఈ విధానం దశాబ్దాల కాలంగా ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం గ్రామ గిరిజన కట్టుబాట్ల ప్రకారం ఎవరికీ కేటాయించిన చెట్లు వారే విప్పపూలు ఏరుకునే సంస్కృతి నేటికీ కొనసాగుతున్నది. పినపాక మండలంలో విప్పపూల సందడితో కోలాహలం మొదలైంది. తెల్లవారుజామునే చెట్ల కిందికి చేరుకొని తెల్లటి విప్ప పూలను ఆదివాసీలంతా ఏరుకుంటారు. ఉదయం 9, 10 గంటలకల్లా తిరిగి గ్రామాలకు చేరుకొని సేకరించి పాత చీరలు లేక చాపల తడికలపై, రోడ్లపై ఆరబెడతారు. విప్పపూల సీజన్ దాదాపు సుమారు మూడు వారాలకు పైగా కొనసాగుతుంది. సేకరించిన పూలను ఎండబెట్టి శుభ్రపరచుకొని గంపలలో ఆదివాసీలు దాచుకుంటారు. అలాగే విప్ప పూలతో ఆరోగ్యకరమైన ఒరిజినల్ గుడుంబాను, నాటు సారాను ఆదివాసులు సొంతంగా తయారు చేసుకుని సేవిస్తుంటారు. తమ కుటుంబాలకు సరిపడా ఇంట్లో ఉంచుకొని, మిగతాది గిరిజన సహకార సంస్థకు ప్రభుత్వ ధరకు అటవీ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తుంటారు. ప్రతి ఏడాది పూలు కొనుగోలు రేట్లను ప్రభుత్వ రంగ సంస్థ జిసిసి గిట్టుబాటు ధరలతో ఆదివాసీల వద్ద నుండి కొనుగోలు చేస్తున్నది. మరి కొంతమంది ఎండబెట్టిన విప్పపూలను వేడిగా, దోరగా వేయించుకొని చిరుతిల్లుగా స్వీకరిస్తుంటారు. ఈ ప్రాంతంలో విప్ప చెట్ల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిపోయింది. అడవికి దగ్గర ప్రాంతంలో నివాసం ఉండే పినపాక మండల గ్రామాల్లో విప్పపూల సేకరణ జోరుగా సాగుతున్నది. అడవి ప్రాంత ఆదివాసి గ్రామాలైన ఉమేష్ చంద్ర నగర్, తిర్లాపురం, విప్పల గుంపు, అమరారం, దుగినేపల్లి పరిసర గ్రామాల్లో విప్పపూల సేకరణతో ఆదివాసీలు బిజీబిజీగా పూల సేకరణలో పాల్గొంటున్నారు. మరో విశేషం ఏమిటంటే దేశంలోనే అత్యంత పుణ్యక్షేత్రాలలో ఒకటైన భద్రాచలం శ్రీ రాముల వారికి పూర్వకమైన ప్రసాదాలలో శబరి భక్తరాలు ప్రసాదాలను విప్పపూలు కూడా చోటు చేసుకున్నాయి. భద్రాచలం రామాలయం వద్ద పరిశుభ్రంగా ఉండే విప్పపూలను ప్యాకెట్లు కట్టి భద్రాద్రి రామాలయం తరలి వచ్చే భక్తులకు అక్కడి వ్యాపారులు విక్రయిస్తుంటారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన విప్పపూలు ఆదివాసులు తమ ఇండ్ల ముందు ఆరబోయగా చక్కటి సువాసనలు వెదజల్లుతుంటాయి. కాగా విప్పపూలు రాలిపోయిన అనంతరం కాలక్రమంలో మే, జూన్ మాసాల్లో కాయలుగా తయారవుతాయి. విప్ప కాయల సేకరణ కూడా సీజన్ మాదిరిగానే చెట్లపై హక్కులు కొనసాగుతుంటాయి. విప్పకాయల సమయంలో కూడా ఎవరికి కేటాయించిన చెట్లలో వారే విప్ప కాయలు కూడా ఏరుకునే విధంగా గ్రామ కట్టుబడి ఆదివాసి తీర్మానం ప్రకారం కొనసాగుతుంటుంది. కాయలు ఎండబెట్టి భర్తలతో గానుగ ఆడించి అత్యంత శ్రేష్టమైన విప్ప నూనెను ఆదివాసిలంతా గానుగ పట్టించుకోని తమ ఇళ్ళల్లో పిండివంటలకు, వంటవార్పులకు వినియోగిస్తుంటారు. గిరిజనేతరులు ఇతరులు సైతం పూజా మందిరాలలో విప్ప నూనెను జ్యోతి ప్రజ్వలన,హారతి కోసం భక్తిశ్రద్ధలతో విప్ప నూనెను వాడుకుంటున్నారు. కాగా గిరిజన గ్రామాల్లో పెంపుడు షికారు శునకాల రక్షణ కవచంతో కారాడువుల్లో ఆదివాసీల విప్పపూల సందడి వాతావరణం నెలకొంది.

# బెట్టింగ్ జోరు..!

(మొదటిపేజీ తరువాయి)

లేదబ్బులు... ఈ బెట్టింగ్‌ల పుణ్యమాని వ్యాపారులతో పాటు యువత అప్పులు పాలవుతున్నారు. తాజాగా జిల్లాలో మహిళలు కూడా బెట్టింగ్‌లో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఖమ్మం కేంద్రంతో పాటు బోనకల్లు , మదిర, వైరా, తల్లాడ, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, కొత్తగూడెం,పాల్వంచ, లక్ష్మీ పురం, బూర్గంపాడు, మణుగూరు, భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లెందు, దమ్మపేట తదితర ప్రాంతాల్లో బెట్టింగ్ రాజాలు ఉన్నట్లు తెలుస్తోంది. పైన తెలిపిన ప్రాంతాల్లో పలువురు ఉద్యోగులు, వ్యాపారులు, యువకులు, మహిళలు బెట్టింగ్‌ల పేరిట భారీ మొత్తాల్లో నష్టపోతున్నట్లు తెలుస్తోంది.

**క్రికెట్ అంటే మోజు...**

నేటి యువతకు క్రికెట్ పై ఎంతో మక్కువ ఉంటుంది. సమయం దొరికితే చాలు బ్యాటు, బాల్ పట్టుకుని మైధానాల వెంట పరుగులు తీస్తుంటారు. ఇక దేశవాలి క్రికెట్ పోటీలు జరిగే రోజులు వారికి సందడే సందడి. గతంలో టీవిలకు అతుక్కుని కూర్చునే యువత ఇప్పుడు సెల్ ఫోన్లు పట్టుకుని ప్రతీ బంతిని నిషితంగా చూస్తున్నారు. గత కొంతకాలంగా బెట్టింగ్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు. తమ అభిమాన జట్టు విజయం సాధిస్తుందని కొందరు, మరి కొందరు తమ జట్టు సాధిస్తుందని వేలాది రూపాయల బెట్టింగులు కాస్తున్నారు. ప్రస్తుతం ఐపిఎల్ సీజన్ కొనసాగుతుండటంతో ఉమ్మడి జిల్లాలోకి బెట్టింగ్ రాయుళ్లు రంగంలోకి దిగారు. క్రికెట్ పై మోజున్న వారిని టార్గెట్ చేసుకుని ఈ జూదంలోనికి దింపుతున్నారు. పలు ప్రాంతాల్లో అడ్డాలు తయారు చేసుకుని అక్కడి నుండి ఈ రాకెట్‌ను కొనసాగిస్తున్నారు. దీంతో ప్రతి నిత్యం లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి.

**ఆన్‌లైన్ ద్వారానే బెట్టింగ్‌లు...**

గతంలో బుకీలుగా ముంబై, హైదరాబాద్, విజయవాడలకు చెందిన వారు ఉండే వారు. ప్రస్తుతం ఈ విష సంస్కృతి పట్టణాలు, గ్రామాలకు కూడా పాకింది. క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొనలాంటే ముందుగా బుకీలకు డబ్బులు చెల్లించాలి. గుగుల్ పే, ఫోన్ పే, పేటిఎం ద్వారా నగదు బదిలి చేయాలి, సదరు వ్యక్తి వివరాలు పంపిస్తే ఆ వక్తి ఏ జట్టుకు బెట్టింగ్ పెట్టమంటే ఆ జట్టుపై పెడతారు. బెట్టింగ్‌లో తాను అనుకున్న జట్టు విజయం సాధిస్తే గెలిచిన మొత్తాన్ని కూడా బుకీలు నేరుగా ఆన్‌లైన్ ద్వారానే పంపిస్తుంటారు. కేవలం జట్టు విజయమే కాకుండా, ప్రతీ బంతి, ప్రతీ పరుగు, ప్రతీ వికెట్‌పై కూడా బెట్టింగ్ సాగుతోంది. గెలిచినా, ఓడినా అంతా ఆన్‌లైన్ పేమెంటే.మరో ప్రక్క ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు కూడా అందుబాటులోనికి వచ్చాయి.

**యూతే ఎక్కువ...**

ఐపిఎల్ బెట్టింగ్‌లో ఎక్కువగా పాల్గొంటుంది యూతే. మొదటిగా సరదా కోసం దిగే కుర్రకారు క్రమంగా దానికి బానిసలై పోతున్నారు. తక్కువ సమయంలో ఎక్కువు డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో ఈ రొంపిలోకి దిగుతున్నారు. రూ.100 నుండి మొదలు పెట్టి అప్పులు చేసి వేలాది రూపాయల బెట్టింగ్‌లు కాస్తున్నారు. యువతను కేంద్రంగా చేసుకుని బుకీలు వాట్సాప్ గ్రూపులు తయారు చేసి వల విసురుతున్నారు. రూపాయికి పందింతల లాభం వస్తుందని ఆశ చూపుతున్నారు. ఈ రొంపిలోకి దిగిన వారిలో వ్యాపారులు, వారి పిల్లలు, రాజకీయ నాయకుల పిల్లలు, కాంట్రాక్టర్ల పిల్లలు, ఉద్యోగులు, మహిళలు కూడా ఉంటున్నట్లు తెలుస్తోంది. తొలిదశలో డబ్బులు పోగొట్టుకున్న వారు ఎలాగైనా వాటిని తిరిగి సంపాదించాలనే ఉద్దేశ్యంతో మరి కొంత మొత్తం వెచ్చిస్తూ క్రమక్రమంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఐపిఎల్ మ్యాచ్‌లు ప్రారంభమైన నేపథ్యంలో పోలీసులు బెట్టింగ్ రాయుళ్లపై గట్టి నిఘా పెట్టి అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

# బోస్ ఇప్పుడు మంచి వాడేనా..?

(మొదటిపేజీ తరువాయి)

పని చేస్తున్నాడని, అక్రమ కేసులు బనాయిస్తున్నాడని మొత్తుకున్నారు. అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఖమ్మం వచ్చి సాయిగణేష్ కుటుంబాన్ని పరామర్శించిన తర్వాత ఆయన వాడిన పదజాలం ఇంకా ఖమ్మం ప్రజలు మరిచిపోలేదు. నిన్ను వదలం బిడ్డ అంటూ తీవ్ర పద జాలంతో హెచ్చరించారు. మరి ఇప్పుడు ఆ హెచ్చరికలన్ని తూచేనా. ఇప్పుడు కాషాయం కండువ కప్పుకోగానే సుభాష్‌చంద్రబోస్ పరిశుద్ధుడయ్యాడా అన్నది బిజెపి నేతలు తేల్చాల్సి ఉంది. ఎన్నికల ముంగిట బోస్‌ను కలుపుకుని ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారా, ప్రజల ముంగిటకు వచ్చి ఏమి చెబుతారన్నది వేచి చూడాల్సి ఉంది. ప్రత్యర్థి పార్టీలో ఉంటే ద్రోహి, దుర్మార్గుడు తమ వైపుకు రాగానే సత్యహరిశ్చంద్రుడికి వారసుడు అనే భావన రాజకీయ పార్టీలో పెరిగిపోతుంది. కొన్ని గంటల వ్యవధిలోనే విమర్శించిన నోళ్లు పొగుడుతున్నాయి. జెండాలే శత్రువులా, జెండా మారిస్తే పవిత్రుడవుతాడా అన్నది నేతలు ఆలోచించుకోవాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పార్టీ మార్పిడి తంతు ప్రజల్లో ఏగవింపు కలిగిస్తున్నది. నిన్న మొన్నటి వరకు ప్రజలను ఏ మార్చి ఏవేవో చెప్పిన వారు ఇప్పుడు మనవాడే ఓట్లు వేయండి అని ఎలా చెబుతారు అని ప్రజలే ప్రశ్నిస్తున్నారు. కానీ అవకాశవాదం అన్నింటికి మించి అధికారం చాలా చెడ్డది ఏ పనినైనా చేయిస్తుందనడానికి ఇదో ఉదాహరణ.

# మట్కా దెబ్బకు.. చిత్తవుతున్న కుటుంబాలు..!

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| सोम | 2 | 688 / 26 | 6 | 880 / 62 | 8 | 189 / 89 | 9 | 126 / 98 |
| मंगल | 0 | 488 / 04 | 4 | 400 / 40 | 7 | 557 / 78 | 8 | 468 / 87 |
| बुध | 6 | 600 / 67 | 7 | 250 / 76 | 8 | 800 / 89 | 9 | 199 / 98 |
| गुरु | 3 | 788 / 35 | 5 | 140 / 53 | 7 | 566 / 78 | 8 | 800 / 87 |
| शुक्र | 1 | 588 / 17 | 7 | 269 / 71 | 8 | 125 / 89 | 9 | 388 / 98 |
| शनि | 1 | 560 / 16 | 6 | 123 / 61 | 7 | 160 / 79 | 9 | 469 / 97 |

== Kalyan / Milan Day ==

20-JUL-16

346 3 490
580 445
31,03

358 6 240
448 268
64,96

146 1 380
335 489
01,10

135 8 125
459 224
85,78

== Mumbai / Milan Ngt ==

129 2 390
255 778
20,92

148 3 490
166 788
34,73

169 6 240
790 268
60,30

469 9 568
270 559
90,19

**ప్రజాపక్షం/ లక్ష్మి దేవిపల్లి :** అలవాటు వ్యసనంగా మారింది. ఆ వ్యసనం కుటుంబాలను చిత్తు చేస్తుంది. కొన్ని కుటుంబాలు ఆర్థికంగా ఛిద్రమైపోగా మరికొన్ని కుటుంబాల్లో మట్కా లేపిన చిచ్చు కుటుంబ సభ్యులను తలోదారి చేస్తుంది. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెంతో పాటు పరిసర మండలాల్లోను ఈ మట్కా జూదం యథేచ్చగా సాగుతుంది. ఆన్‌లైన్ ద్వారా మట్కా ఆడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. దినసరి కూలీ చేసుకుని జీవనం సాగించే పేద ప్రజలకు డబ్బులు వస్తాయని ఆశ చూపి చివరకు ఈ ఆటకు బానిసలై సర్వం ఒడ్డేలా చేస్తున్నారు. వ్యాపార సముదాయాల వద్ద వివిధ ప్రత్యేక స్థావరాల వద్ద మట్కా ఏజెంట్లు దందా నిర్వహిస్తున్నారు. ఈ ఆట నిర్వహణకు ఏజెంట్లు పోటీ పడుతున్నారు. చాతకొండ ప్రాంతంలో మట్కా హోం నడుస్తుందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇందులో ఆడేవారు నష్టపోతుండగా ఏజెంట్లు మాత్రం రోజుకు రూ. 2 వేల నుంచి రూ. 5వేలు సంపాదిస్తున్నారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. మట్కా, కళ్యాణి బోర్డు, బ్రాకెట్, ఓపెన్ లాంటి వివిధ రకాల ఆటల పద్దతులను ఆ ప్రాంత ప్రజలకు అలవాటు చేసి లక్షలు గడిస్తున్నారు. పది రూపాయలతో మొదలై లక్ష రూపాయల వరకు ఆడే అవకాశం కల్పిస్తున్నారట. ఈ వ్యసనానికి కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో వందల కుటుంబాలు బలవుతున్నాయి. అధికార యంత్రాంగం ఈ మట్కా జూదాన్ని నిరోధించి ఈ వ్యసనానికి బానిసలైన వారిని కాపాడాలని కోరుతున్నారు.

# కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్






ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : రానున్న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్లులోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి కలెక్టర్ విపి గౌతమ్ సందర్శించి రాబోయే పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్ రూములు, రిసిప్షన్ కేంద్ర ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలనలు చేశారు. ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ పరిధిలోని ఏడు సెగ్మెంట్ల వారీగా స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూం ల ఏర్పాట్లకు అధికారులకు సూచనలు చేశారు. కొత్తగా నియమిస్తున్న రెండవ అంతస్తులో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ రూంలు అనువుగా చూసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూంలకు కిటికీలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. భద్రత పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వాడిన ఫెన్సింగ్ ను తిరిగి ఉపయోగించాలన్నారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు, పోస్టల్ బ్యాలెట్లకు గదులు సిద్ధం చేయాలన్నారు. 25 అగ్నిమాపక పరికరాలు ఇప్పటికి ఇక్కడే ఉన్నట్లు తెలిపారు. అదనంగా కావాల్సిన వాటి ఏర్పాటు, స్ట్రాంగ్ రూములకు అలారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడివో లను తమ తమ మండల పరిధిలో ఎన్నికల సంబంధ అన్ని ఏర్పాట్లపై బాధ్యత పెట్టాలన్నారు. కేంద్రీకృత రిసిప్షన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించారు. ప్రవేశం, నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. పెద్ద సమూహాన్ని హ్యాండిల్ చేసే టాస్క్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఇవిఎంల రవాణా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రిసిప్షన్ కేంద్రంలో రెయిన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలన్నారు. ఒకే భవనంలో ఏడు సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ జరగనున్నందున ఏ సెగ్మెంట్‌కు సంబంధించిన ఇవిఎంలు ఆ సెగ్మెంట్‌కు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇవిఎం తరలింపు సిబ్బందికి సెగ్మెంట్ ల వారీగా కలర్ కోడ్‌తో టీ షర్టులు ఇవ్వాలని, సెగ్మెంట్ల పేరు వాటిపై ప్రింట్ చేయించాలన్నారు. సెగ్మెంట్లకు సంబంధించి నామ సూచికలు, బ్యానర్లు, స్టిక్కర్లు, రూట్ మ్యాప్‌లు తదితర అన్నింటిపై ఆయా సెగ్మెంట్‌కి కేటాయించిన రంగునే వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ సెగ్మెంట్ కి వెళ్లే వారిని ఆ సెగ్మెంట్‌కి వెళ్లేలా ప్రవేశం దగ్గర బాధ్యత గల అధికారిని ఉంచి మార్గదర్శనం చేసేలా చూడాలన్నారు. శిక్షణ కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. శిక్షణకు సంబంధించి పిపిటి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణ ఐపిఎస్ పి. మౌనిక, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యాంప్రసాద్, ట్రాన్స్‌కో ఎస్ఈ సురేందర్, ఎస్డిసి ఎం. రాజేశ్వరి, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్ స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షనా..? బదిలీనా..?

- డాక్యుమెంటరీ రైటర్లపై టాస్క్‌ఫోర్స్ నిఘా..?
- దళారుల ఏర్పాటులో ఆ ముగ్గురు
- తప్పుడు డాక్యుమెంట్లు సృష్టిస్తుంది ఎవరు..?






ప్రజాపక్షం/వైరా: వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉన్న కొంత మంది డాక్యుమెంటరీ రైటర్లు లోన్ పేరుతో ఇళ్ళకు రిజిస్ట్రేషన్ అవసర మని చెప్పి రకరకాల పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించి దళారులను గ్రామాల వారీగా ఏర్పాటు చేసుకొని సరికొత్త దందాకు తెరలేపడానికి వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సమీపంలో ముగ్గురు డాక్యుమెంట్ రైటర్లు కీలకమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ డాక్యుమెంటరీ రైటర్ల కనుసైగల్లోనే సబ్ రిజిస్ట్రార్ పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలా ముగ్గురు డాక్యుమెంటరీ రైటర్లు దళారి వ్యవస్థను ఏర్పాటు చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా అమాయక ప్రజలను రిజిస్ట్రేషన్‌ల పేరుతో దోపిడి చేయడంతో పాటు ప్రామిసరీ నోట్లు రాయించుకున్నారని ఆరోపణలు లేకపోలేదు. అసలు ఆ డాక్యుమెంటరీ రైటర్లు మేము చెప్పిందే వేదం ఎలాంటి రిజిస్ట్రేషన్ అయినా చేపిస్తాం బ్యాంకు లోన్ ఇప్పిస్తామని మధ్యలో పెట్టుకున్న దళారులను గ్రామాల్లోకి వదిలారు. ఆ దళారులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి మీ ఇళ్ళు రిజిస్ట్రేషన్ చేయించుకోండి మీకు లోన్ ఇప్పిస్తాము అంటూ కొన్ని ప్రైవేటు బ్యాంకుల పేర్లు వారికి చెప్పి ఒక మాయ ప్రపంచాన్ని సృష్టించి భారీగా అప్పిచ్చినట్లు ప్రాంసరీ నోట్లు కూడా రాసుకుంటున్నారు. అంటే వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏ విదంగా ఉందో ఒక్కసారి ఆలోచించాలి. ఇప్పటిక తప్పుడు రిజిస్ట్రేషన్‌లపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరును కొంతమంది డాక్యుమెంటరీ రైటర్ల విధానాన్ని తప్పుపడుతున్నారు. ఇప్పటికే టాస్క్‌ఫోర్స్ డాక్యుమెంటరీ రైటర్లపై నిఘా ఏర్పాటు చేశారనే సమాచారం లేకపోలేదు. అవినీతి ఆరోపణలతో ఇటీవల తప్పుడు రిజిస్ట్రేషన్‌లపై జిల్లా రిజిస్ట్రార్ విచారణ జరిపిన తర్వాత వారి ఉద్యోగాల కాపాడుకునేందుకు కొంతమంది అధికారులు పడరాని పాట్లు పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే అటెండర్ దూసా కృష్ణను భద్రాచలంకి పంపిచినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ వైరా కార్యాలయంలో జరిగిన అవినీతి తప్పుడు రిజిస్ట్రేషన్‌లో కృష్ణ పాత్ర కూడా కీలకం అని చెప్పవచ్చును. ఎందుకంటే అటెండర్ కృష్ణ పెద్ద ఎత్తున డాక్యుమెంట్ రైటర్ల ఆదేశాలతో రిజిస్ట్రార్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసేవారు. వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన తప్పుడు రిజిస్ట్రేషన్‌లపై జిల్లావ్యాప్తంగా చర్చను జరగడంతో పాటు రాష్ట్రస్థాయిలో కూడా తప్పుడు రిజిస్ట్రేషన్‌లపై 1/70 యాక్ట్ రిజిస్ట్రేషన్‌పై జోరుగా చర్చ కొనసాగుతుంది. సంబంధిత జిల్లా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు రిజిస్ట్రేషన్‌లు చేసిన అధికారులపై సస్పెన్షన్ వేటు వేసాత్రా లేదా బదిలీలతోనే సరిచేస్తారా అనేది వేచిచూడాల్సిందే.

# గుడ్‌ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



ప్రజాపక్షం/ముదిగొండ: ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో పవిత్ర శుక్రావరం(గుడ్‌ఫ్రైడే) సందర్భంగా బాణాపురం చర్చ్ విచారణ గురువులు శౌరి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు పొందిన శ్రమలను గురించి తెలియజేస్తూ గ్రామ వీధులలో శిలువను మోస్తూ శిలువ మార్గం నిర్వహించారు. ఏసు మరణం ప్రజల పాప వియోచనకు కారణమైన మరణం, కావున ఈ శుక్రవారం శుభదాయకమని క్రైస్తవులు నమ్ముతారు. క్రీస్తు శ్రమలను తెలియజేస్తూ,క్రీస్తును ఆరాధిస్తూ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఏసుక్రీస్తు మార్గంలో నడుస్తూ సాటివారి పట్ల ప్రే గౌరవంతో ఉండాలని,శాంతి సమాధానంతో ఏసు ప్రేమలో జీవించాలని ప్రార్థించారు. ఈ ప్రార్థనలో సంఘస్థు,సంఘ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే వేడుకలు



ప్రజాపక్షం/నేలకొండపల్లి : మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో పట్టణం అంతా శిలువ మార్గం ను మోసేందుకు భక్తులు పోటీలు పడ్డారు. ఏసుక్రీస్తు బోధనలతో, పాటల ఆలపిస్తూ ముందుకు సాగారు. మండలం లోని చెరువుమాధారం, రాజేశ్వరపురం, కోరట్లగూడెం, పైనంపల్లి, సధాశివాపురం తదితర గ్రామాలలో చర్చిలలలో ఏసుక్రీస్తు నామంతో మారుమోగాయి. పలువురు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఆ హత్యలకు తెలంగాణ పోలీసులదే బాధ్యత

## -జగన్ పేరిట మావోయిస్టుల లేఖ


భారత కమ్యూనిస్టు (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ
పత్రికా ప్రకటన

ప్రజాపక్షం/ ఖమ్మం : గడ్చిరోలి లో జరిగిన మావోయిస్టుల హత్యలకు తెలంగాణ ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ ఆరోపించారు. దుమ్ముగూడెంలోఅరెస్టు చేసి మాయం చేసిన ఛత్తీస్‌గఢ్ ఆదివాసీ యువకులను ఏమి చేశారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ పేరిట శుక్రవారం పత్రికలకు ఒక లేఖ విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పేరుతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ బిజెపితో చేతులు కలిపి విప్లవ ప్రతీఘాతుకంగా వ్యవహరిస్తుందని రెండు పార్టీలు కలిసి ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయని ఆ లేఖలో తెలిపారు. ప్రజాస్వామిక వాదులపై దాడులు చేయడానికి, మావోయిస్టు పార్టీని పూర్తిగా నిర్మూలించడానికి నిర్ణయాత్మక యుద్ధాన్ని ప్రకటించాయన్నారు. పలువురు మావోయిస్టు నేతలను, విప్లవ కారులను హత్య చేస్తున్నారని గడ్చిరోలిలో జరిగినది బూటకపు ఎన్‌కౌంటర్ అని జగన్ ఆ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ ద్వారా ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు చేశారని తినే పదార్థాల్లో విషం కలిపి వారు స్పృహ కోల్పోయేలా చేశారని ఆయన ఆరోపించారు. ఆ తర్వాత పట్టుకుని చిత్ర హింసలకు గురి చేసి క్రూరంగా హత్య చేశారని ఇది మొత్తం మంచిర్యాల ఎస్‌పి ద్వారా అమలు చేశారని ఆ నెత్తుటి మరకలు తెలంగాణ పోలీసులకు అంటకుండా మహారాష్ట్ర పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లుగా కథ చిత్రీకరించారని జగన్ తెలిపారు. గడ్చిరోలిలో జరిగిన ఎన్‌కౌంటర్‌కు, ఆదివాసీ యువకులను మాయం చేసిన ఘటనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని, యువకుల వివరాలను బహిరంగ పర్చాలని, వారిని మాయం చేసిన పోలీస్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న దయాకర్‌రెడ్డి



ప్రజాపక్షం/కొణిజర్ల : మండల పరిదిలోని అమ్మపాలెంలో కాంగ్రెస్ నాయకుడు దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గాలీబ్ పాషా శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశాడు. ఈ విందు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి హాజరయ్యారు. తొలుత మజీద్‌లో జరిగిన ప్రార్థనలో పాల్గొన్నాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రంజాన్ మాసంలో ముస్లింలు ఒక్కపొద్దు ఉండి భక్తి శ్రద్దలతో ప్రార్థనలు నిర్వహిస్తారని అన్నారు. ముస్లిం మత పెద్దలతో మాట్లాడారు. గ్రామంలోని పలు సమస్యలపై చర్చించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్ , రాయల పుల్లయ్య, కోసూరు శ్రీనివాసరావు , రాంపూడి రోశయ్య, మోష , ముస్లింలు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో 'గుడ్‌ఫ్రైడే' వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని పలు చర్చిలలో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. ప్రభువైన ఏసుక్రీస్తు శిలువ నెక్కి తన రక్తాన్ని చిందించిన ఈ రోజును అత్యంత పర్వదినాన్ని పురస్కరించుకుని చర్చిలలో ప్రత్యే ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఫాస్టర్లు,బ్రదర్లు, వాఖ్యముని బోదించి,ప్రార్థనలు చేశారు. అనంతరం విశ్వాసులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తొలుత క్రీస్తు సిలువ మర్గాన్ని అనుసరించి పురవీధుల్లో విశ్వాసులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాద్‌రాజు, మోషే బేతెస్థ స్వస్థత ప్రార్థన సేవమందిరం ఫాస్టర్ మోషే సాల్మన్, కర్మేల్ ప్రేయర్‌టవర్ ఫాస్టర్ పీటర్ తడగొండ,ఎస్తేర్ పీటర్, కృపాసువార్త ప్రార్థన మందిరం శ్యామ్‌బాబు, తదితర ప్రార్థన మందిరములు ఫాస్టర్లు ఆయా చర్చిలలో నిర్వహించిన వేడుకలలో పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర :** తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ వేడుకుల సందర్భంగా మధిరలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్విట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పూర్వ వైభవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్‌బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు, మండల అధ్యక్షులు మార్నిడి పుల్లారావు, సునీల్, గురువులు, జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మండలంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మధిరమండలం దేశినేనిపాలెం గ్రామంలో గుడ్ ఫ్రైడ్ సందర్భంగా బయ్యారం విచారణ గురువులు ఫాదర్ ప్రేమ్‌సాగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామ వీధుల్లో శిలువను మోస్తూ శిలువ మార్గం నిర్వహించారు. జీసెస్ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని, ప్రేమ, దయ, కరుణలాంటి సద్గుణాలను కలిగి ఉండి ఎదుటివారికి సహాయం చేయాలని కోరారు. అదేవిధంగా మధిర పట్టణ,ం మండలంలోని పలు చర్చిల్లో , ప్రార్థనా మందిరాల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాథర్లు, దీక్షా పరులు, సంఘం పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**ప్రజాపక్షం/గుండాల :** జాతీయస్థాయి 33వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రంనుండి గుండాల మండలం కాచనపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని యనగంటి సుమాంజలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి లోని టిఎస్‌డబ్యుఆర్ఎస్ స్కూల్‌నందు 9వ తరగతి విద్యనభ్యసిస్తుందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ నెల 31నుండి ఏప్రిల్ 3వ తారీకువరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరగబోయే 33వ సబ్‌జూనియర్ జాతీయ స్థాయి కబడ్డి టోర్నమెంట్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రకబడ్డిజట్టు తరపున పాల్గొనేందుకు ఎంపికపట్ల రాష్ట్రకబడ్డి అసోషియన్ ప్రదాన కార్యదర్శి కె జగదీశ్వర్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుమాంజలి ని పాఠశాల ప్రదానోపాద్యాయులు సునీత, పిడి సుజాత, పిఇటి నాన్సి, కబడ్డి కోచ్ కనకమహాలక్ష్మి, ఉపాద్యాయులు, తోటివిద్యార్థులు విద్యార్థినిని అభినందించారు.

## యువరైతు మృతి



**ప్రజాపక్షం/గుండాల :** మండలపరిదిలోని నాగారం గ్రామానికి చెందిన జోగ శేఖర్(28) పురుగుల మందు సేవించి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది . కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తనకున్న అయిదు ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగుచేయగా రెండు ఎకరాలవరకు పంట దెబ్బతినగా చనస్తాపానికి గుర్రై తెల్ల వారుజామున పురుగులమందు సేవించి అపస్మారక స్థితిలోఉన్న శేఖర్‌ను 108 ద్వార గుండాల పిహెచ్‌సికి తరలించగా అప్పటికె మృతిచెందినట్లు వైద్యసిబ్బంది తెలిపినట్లు తెలిపారు. మృతదేహాన్ని స్థానిక పోలీసులు పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందుకు తరలించి కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఖమ్మం రూరల్‌లో.. గృహజ్యోతి@14,671

- ఆన్‌లైన్‌లో మరల 700వందల దరఖాస్తుల నమోదు
- ఎన్నికలకోడ్‌తో ప్రస్థుతం ప్రక్రియ నిలిపివేత
- ఆన్‌లైన్ పూర్తియితే అర్హులకు మార్చి,ఏప్రిల్ జీరోబిల్‌లు
- జీరోబిల్‌లకు రూ.44లక్షలు చెల్లించనున్న ప్రభుత్వం

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా 200లలోపు యూనిట్ల వాడుకున్న కేటగిరి వన్ వినియోగదారులకు జీరో బిల్లులు జారీ పూర్తయింది. విద్యుత్ సిబ్బంది ఫిబ్రవరి నెల బిల్లులను మార్చి నెలలో రీడింగ్ నమోదు చేసుకుని 200యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించుకున్న వారికి జీరోబిల్‌లను మంజూరు చేశారు. ఖమ్మం రూరల్ మండలంలో సొంత,కిరాయి వారు కలుపుకుని 28,854 గృహ విద్యుత్ వినియోగ దారులు ఉన్నారు. ఇందులో కోతులగుట్టసబ్‌స్టేషన్ పరిధిలో 14,836, పల్లెగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో 8,425, ఆరెంపుల సబ్‌స్టేషన్ పరిధిలో 5,593 సర్వీసులు ఉన్నాయి. ప్రజాపాలన ద్వారా 31,286 దరఖాస్తులు రాగా..అందులో అర్హులైన 14,671 మందికి జీరోబిల్ వర్తించింది.

**ఆన్‌లైన్ పూర్తితో పెరగనున్న అర్హులు...**

ప్రజాపాలన ద్వారా మొత్తం 31,286 దరఖాస్తులు చేసుకున్నారు. రేషన్‌కార్డుతో పాటు ఇతర వివరాలను సక్రమంగా అందించిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 14,667మందికి గృహజ్యోతి అమలైంది. ఈ సర్వీసులకు ప్రభుత్వం రూ.44లక్షలు చెల్లించాల్సి ఉంది. విద్యుత్ సిబ్బంది ఫిబ్రవరి నెలకు సంబంధించి మార్చి నెలలో తీసిన రీడింగ్‌లో అర్హత ఉన్నవారికి జీరోబిల్‌ను ఇచ్చారు. కానీ ఇందులో అర్హత కలిగన వారికి సైతం జీరోబిల్‌లు మంజూరు కాలేదు. వీరికి దరఖాస్తులలో తప్పుడు సమాచారంతో పాటు ఆన్‌లైన్ సమయంలో చోటు చేసుకున్న తప్పిదాలతో వర్తించలేదు. ఇందులో ప్రధానంగా దరఖాస్తుదారులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా కలిసి ఉన్నప్పుడు జారీ చేసిన రేషన్ కార్డు నెంబర్‌లను దరఖాస్తులో వేయడం వల్ల గృహజ్యోతి పథకం వర్తించలేదు. తెలంగాణ ప్రభుత్వంలో ఇచ్చిన తెల్ల రేషన్‌కార్డు నెంబర్‌ను ఇచ్చిన వారికి మాత్రమే జీరోబిల్‌లు వచ్చాయి. అంతేకాకుండా రేషన్ కార్డు ద్వారా ఒక్క ఇంటికి మాత్రమే పథకం వర్తింపు ఉండగా...రెండు,మూడు కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవడంతో వర్తించలేదు. అర్హత ఉండి తప్పిదాలతో జీరోబిల్ రానివారికి ఆన్‌లైన్ పూర్తయితే లబ్ధిదారుల సంఖ్య పెరగనుంది. వీరికి మార్చి నెలలో రాని జీరోబిల్ ఫిబ్రవరిలో తీసే బిల్లు కలిపి జీరోబిల్ అందనుంది.





**ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆన్‌లైన్ నిలిపివేత...**

గృహజ్యోతి పథకానికి అర్హత ఉండి ప్రజాపాలన దరఖాస్తులు,ఆన్‌లైన్ సమయంలో చోటు చేసుకున్న తప్పిదాలతో జీరోబిల్‌రాని వారి కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. వీరి కోసం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మరల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను చేపట్టారు. తప్పులను సరి చేసి 700వందల వరకు దరఖాస్తులను నమోదు చేశారు. పాత దరఖాస్తులను మరల ఆన్‌లైన్ నమోదు చేయడంతో పాటు కొత్త దరఖాస్తులను అధికారులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను తాత్కలికంగా నిలిపివేశారు. అయితే అధికారులు మరల కల్పించిన ఆన్‌లైన్ నమోదుతో మార్చి,ఏప్రిల్ బిల్లులు కలిపి జీరోబిల్ వస్తాయిని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ఇది నిరంతరం ప్రక్రియ అని ఆందోళన చెందవద్దని అర్హత ఉంటే తప్పకుండా జీరోబిల్ వర్తిస్తుందని తెలుపుతున్నారు. ఇదిలా ఉండగా ఆన్‌లైన్ నమోదు క్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో తమ దరఖాస్తులు ఆన్‌లైన్ కాలేదని ఈ సారి కూడా తమకు గృహజ్యోతి పథకం వర్తించకపోవచ్చని అర్హులు ఆందోళన చెందుతున్నారు.

**అర్హత కలిగినవారు బిల్లు కట్టొద్దు : క్రాంతి సింహా, కోతులగుట్ట సబ్‌స్టేషన్ ఏఇ,**



ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని తప్పిదాలతో జీరోబిల్‌రాని అర్హులు కరెంట్ బిల్లు కట్టవద్దు. మరల ఆన్‌లైన్‌కు ప్రభుత్వం అవకాశం ఇచ్చినందున అర్హత ఉంటే మార్చి,ఫిబ్రవరి నెలలకు సబంధించిన జీరోబిల్‌లలు వస్తాయి. గృహజ్యోతి పథకం నిరంతరంగా కొనసాగుతుంది అర్హత కలగిన వారు ఆందోళన చెందవద్దు.

## ప్రభుత్వ హస్పిటల్స్ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్థానిక ప్రభుత్వ హస్పిటల్స్ లో పని చేస్తున్న కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని వైద్య విధాన పరిషత్ హస్పిటల్ లో పని చేస్తున్న కార్మికులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ని శుక్రవారం సందర్శించారు. వారి గోడు ను ఆలకించారు. అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పని చేస్తున్న వారికి నాలుగు నెలలు గా వేతనాలు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు అందక...ఆర్థాకలితో విధులు నిర్వహిస్తున్న పాలకులకు చిత్తశుద్ధి లేకపోవటం దారుణం అన్నారు. తెలంగాణ లో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది నేటి వరకు అమలు చేయటం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. వీరి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి బడ్జెట్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల



అనంతరం ఒక కమిటిని ఏర్పాటు చేయాలని కోరారు. వీలైనంత త్వరలోనే జీతాలు అందించకపోతే సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, సంఘం నాయకులు చిర్రా నవీన్, కైలాసపు మాధవి, బీమాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలతో, ఉపవాస దీక్షలతో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కల్లూరు లోని ప్రధాన రహదారిపై ప్రత్యేక ప్రార్థనలు తో పాటు బైబిల్ వాక్యాలు, పాటలతో 14 సార్లు పడిన శ్రమలను స్మరించుకుంటూ పురవీధులలో బహిరంగ సిలువ ప్రదర్శన చేశారు. ప్రభు మరణంను పడిన శ్రమలను ప్రజలకు కండ్లకు కట్టిన ట్టుగా ప్రదర్శించారు. మత గురువులు నరేష్ జోష్, ఆనంద్‌లు గుడ్ ఫ్రైడే పూజలు చేశారు. కల్లూరు, పేరువంచ, కప్పల బంధం, పాయపూర్, లింగాల, కృష్ణయ్య బంజర, పుల్లయ్య బంజర తదితర గ్రామాల క్రైస్తవులు కల్లూరులో పాల్గొన్నారు. అదే విధంగా పెద్ద కోరుకొండిలోని ఆర్ సి ఎం చర్చి వద్ద నుండి నాలుగు కిలోమీటర్ల మేర పాదయాత్రతో ప్రత్యేక ప్రార్థనలు ప్రభువు 14 సార్లు పడిన పాటులను స్మరించుకుంటూ పాటలతో బైబిల్ వాక్యాలతో ప్రభువు మరణ సమయంలో పడిన శ్రమలు బాధలు ను కండ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. వెన్నవల్లి గుట్ట వద్ద మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రార్థనలు జరిగాయి. మత గురువులు జోజిబాబు గుడ్ ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న కోరుకొండి, వెంకటాపురం, పెద్ద కోరుకొండి, చెన్నూరు ఎర్రబోయినపల్లి, వెన్నవల్లి, కిష్టారం, పోచవరం తదితర గ్రామాల నుంచి క్రైస్తవులు, యువతీ యువకులు, సంఘ పెద్దలు, ఉపదేశకులు, కన్య స్త్రీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలు ముగిశాయి. సి ఎస్ ఐ చర్చిలలో ప్రత్యేక పూజలు ప్రార్థనలు జరిగాయి.



# అక్రమ కట్టడాలు కూల్చివేత

### పువ్వాడ ఉదయ్ నగర్‌లో ఉద్రిక్తత





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేసేందుకు అధికారులు పూనుకోవడంతో పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామ పంచాయితీలో శుక్రవారం ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కోయచలక సర్వే నెం.192లో పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించింది. ఆ తర్వాత 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మరల ఖమ్మం నగరంలో కాలువ కట్టపై నివసించే వారికి గతంలో ఇచ్చిన స్థలాలనే మరల కేటాయించింది. ఆ సమయంలో పలువురు ఇండ్లు నిర్మించుకుని నూతనంగా పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామ పంచాయితీ ఏర్పాటైంది. ఈ క్రమంలో పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని సాధన కళాశాల సమీపంలోని పట్టాలు పొందిన వారు ఎటువంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో, ఆ ప్రాంతంలో స్థలాలు అక్రమంగా విక్రయిస్తున్నారన్న ఆరోపణలు రావడంతో అధికారులు 2020 21 సంవత్సరంలో స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయితే అట్టి స్థలంలో ఇటీవల పలువురు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామ పంచాయితీలో అక్రమంగా స్థలాలు ఆక్రమించుకున్నారని, విక్రయించారన్న ఆరోపణలు వినవచ్చాయి. ఈ నేపథ్యంలో అధికారులు అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలాల్లో అక్రమంగా బేస్‌మెంట్లు, రేకుల షెడ్లు వంటి నిర్మాణాలను జేసిబిలతో తొలగించారు. రఘునాథ పాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, సిబ్బంది, పోలీసుల సమక్షంలో అక్రమ నిర్మాణాలను తొలగించారు. లక్ష లాది రూపాయలు పెట్టి కొనుగోలు చేసి నిర్మాణాలు చేస్తున్న వాటిని అధికారులు తొలగిస్తున్నారని పలువురు బాధితులు వాపోయారు.



**అక్రమ నిర్మాణాలు తొలగింపు : తహసీల్దార్ లూథర్ విల్సన్**

ఎటువంటి అనుమతులు, ఆధారాలు లేకుండా అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగిస్తున్నట్లు రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్ తెలిపారు. సర్వే నెం. 192లో ప్రభుత్వం పలువురికి ఇండ్ల పట్టాలు అందించిందని అట్టి స్థలాల్లో ఎవరు నిర్మాణాలు చేసుకోలేదని తెలిపారు. స్థలాలను ఇతరులకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయన్నారు. 2021 సంవత్సరంలో పట్టాలు ఇచ్చి ఖాళీగా ఉన్న స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అట్టి స్థలాల్లో ఇటీవల కొంత మంది నిర్మాణాలు చేపట్టారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనుమతులు లేకుండా నిర్మించిన 12 కట్టడాలను కూల్చివేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించినా, అనుమతులు లేకుండా నిర్మించినా, ప్రభుత్వ భూమిని, ప్లాట్లను అమ్మినా, కొనుగోలు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఏసు క్రీస్తు అందరికీ ఆదర్శం

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెంః** శిలువపై ఉన్న చివరి క్షణాల్లో కూడా శత్రువులను సైతం క్షమించి తన ప్రేమతత్వాన్ని చాటిన ఏసు క్రీస్తు జీవితం ప్రజలందరికీ ఆదర్శమని ఏలువారిగూడెం బేతేలు ప్రార్థన మందిరం ఫాస్టర్ నందిగామ అమృతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిరుమలాయపాలెం పిండిప్రోలు సుబ్లేడు,మాధురిపురం,బీరోలు,కాకరవాయి, ఏలూవారిగూడెం,గోపాలపురం, మేడిదపల్లి పలు గ్రామాల్లో సిఎస్ఆర్‌సిఎం మేడగది బేతేలు ప్రార్థన మందిరాలలో గుడ్‌ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ నందిగామ అమృతరెడ్డి మాట్లాడుతూ..ఏసు క్రీస్తు మానవాళి పట్ల ప్రేమ,నిస్సహాయుల పట్ల కరుణ,శత్రువుల పట్ల క్షమా హృతయం కలిగి తన బోధనలతో ప్రజలను మంచి వైపు నడిపించారని తెలిపారు. మనుషుల మద్య సామరస్యం ఉండాలని, త్యాగానీతి కలిగి ఉండాలని, తోటివారికి నిస్వార్థ సేవ చేయాలనే క్రీస్తు బోధనలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఫాస్టర్ అమృతరెడ్డి అన్నారు. గుడ్‌ఫ్రైడేని పురస్కరించుకుని క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్దలతో తెల్లవారుజాము నుండి ప్రార్థనా మందిరాలలో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల్లో క్రైస్తవులు పురవీధులలో సిలువ మార్గం నిర్వహించారు. శిలువ వేసిన సమయంలో ఏసు ప్రభువు చెప్పిన ఏడు మాటలను ధ్యానం,ప్రార్థన సందేశాలను క్రైస్తవ మందిరంలో పంచుకున్నామని అమృతరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలివారిగూడెం బేతేలు చర్చి ఫాస్టర్ అమృతరెడ్డి, సిస్టర్ ఉమాగ్రేస్, పాల్‌రెడ్డి, ఆమోతిరెడ్డి, యోనారెడ్డి, సంపత్‌రెడ్డి,శాంతకుమార్, తిరుమలాయపాలెం ఫాస్టర్ జార్జి, పిండిప్రోలు పవన్‌కుమార్, బీరోలు అల్లు ఏలియా, కాకరవాయి ప్రవీణ్, చౌటపల్లి సుధాకర్, సుబ్లేడు తిరుమలారావు, మేడిదపల్లి పేతులు, మాధురిపురం మార్కు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

**ప్రజాపక్షం/భద్రాచలం :** క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్దలతో గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు. 40 దినాల పాటు ఉపవాస ప్రార్థనలు చేసిన భక్తులు ఈ శుభ శుక్రవారం నాటితో ఉపవాసాలను విడుస్తారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని క్రైస్తవ ఆలయాల్లో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు అత్యంత నిష్టతో జరుపుకున్నారు. ప్రధానంగా కొత్తగూడెంలోని సిఎస్ఐ చర్చితో పాటు, భద్రాచలం, ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట నియోజక వర్గాల్లోన్ని అన్ని డినామినేషన్లకు సంబంధించి చర్చీల్లో ప్రార్థనలు జరిగాయి. ఈసందర్భంగా పలువురు సిలువ ధ్యాన్య సందేశాలను అందించారు. ఏసుక్రీస్తు మానవాళి పాపపరిహారార్థమై సిలువలో ప్రాణం వదిలారని, ఆయన చిందించిన రక్తంతో మనుష్యులకు పాప క్షమాపన దొరుకుదని తెలిపారు. ఈ సందర్భంగా క్రీస్తు సిలువలో పలికిని ఏడు మాటలను వివరించారు. ఈ సందర్భంగా ఆర్‌సిఎం చర్చీస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదార్ల వెంట సిలువ ధ్యానం కార్యక్రమాలతో పాటు పలువురు సిలువను మోస్తూ క్రీస్తు పడిన శ్రమను చాటి చెప్పారు.



## అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో టిఎస్ఎఫ్‌డిసి విఫలం



**ప్రజాపక్షం/ములకలపల్లి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అటవీ అభివృద్ధి సంస్థ ఆధీనంలో ఉన్న సుమారు 62వేల ఎకరాల ప్లాంటేషన్‌లో ప్రతి సంవత్సరం వేసవిలో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాల నివారణలో ఆ సంస్థ పూర్తిగా విఫలం అయిందని ఆదివాసీ జీవన విధానం ఆరోపించింది. శుక్రవారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆ సంస్థ డివిజన్ మేనేజర్ చంద్ర మోహన్‌కు వినతి పత్రం అందించారు. వారి దృష్టికి తీసుకువెళ్ళారు. కర్రను సేకరించిన తరువాత వాటిని తగలబెట్టడం జరుగుతుందని, ఎవరైనా కావాలని వీటికి నిప్పంటిస్తున్నారా లేక ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కనుక మీ సంస్థనే వాటిని తగలబెట్టిస్తున్నదా అనే అనుమానం ప్రజల్లో ఉందన్నారు. టీఎస్ఎఫ్‌డిసికి ఆదాయం వచ్చే పనులపై శ్రద్ధ పర్యావరణం, జీవ వైవిధ్యం పట్ల అటవీ భూములు కారు చౌకగా లీజుకు తీసుకొని వ్యాపారం చేస్తున్న ఈ సంస్థ పంట తరువాత తగలబడుతున్న ప్లాంటేషన్ నిర్వాహణ కోసం ఇప్పటి వరకు ఏమి చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. దీన్ని బట్టి కేవలం ఆదాయంపై ఉన్న శ్రద్ధ సమాజ హితంపై లేదన్నది అక్షరాల నిజమన్నారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సొసైటీ డైరెక్టర్ వెంకటరెడ్డిపై హత్యాయత్నం..!



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని చెరువుమాధారం సొసైటీ డైరెక్టర్ కాటం వెంకటరెడ్డిపై హత్యాయత్నం జరిగింది. బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం లో జరుగుతున్న అంకమ్మ జాతర కు సొసైటీ డైరెక్టర్ వెంకటరెడ్డి కుటుంబంతో సహా వెళ్లాడు. వెంకటరెడ్డి పిల్లలకు ఆట, బొమ్మలను కొనుగోలు చేస్తుండుగా...అదే గ్రామానికి చెందిన మరో సొసైటీ డైరెక్టర్ అనిల్ తనపై హత్యాయత్నం చేశాడని బాధితుడు ఆరోపించారు. పాత కక్షలను దృష్టిలో ఉంచుకుని కత్తి చేత పట్టుకుని తనను చంపేందుకు మీదకు రావటంతో తన భార్య అడ్డుపడటంతో చంపలేదని అన్నారు. సొసైటీ ఉప ఎన్నికల నేపధ్యం నుంచి తనపై దాడి చేస్తున్నాడని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఎప్పటికైనా చంపుతానని బెదిరిస్తున్నాడని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ప్రాణ భయంతో పరుగులు తీశానని వాపోయారు. అతని నుంచి తనకు రక్షణ కల్పించాలని స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/భద్రాచలం :** తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భద్రాచలం పట్టణంలోని తాళ్లూరి వీరరాఘవయ్య ఇంటి మందు జెండా ఆవిష్కరించారు. అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె అజీం, ఉపాధ్యక్షులు కొడాలి శ్రీనివాస్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు భారతదేశానికే ఆదర్శనేత అన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోనికి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కూడు,గూడు,నీడ అనే నినాదంతో 1982 మార్చి 29న తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారని చెప్పారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇల్లు, రైతులకు ఉచిత కరెంట్ వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కును తీసుకొచ్చారని, ఇది దేశ చరిత్రలోనే సువర్ణ అధ్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంచాల రాజారాం, అబ్బినేని శ్రీనివాసరావు, కంబంపాటి సురేష్, చిట్టిబాబు, ప్రకాశరావు, రాంబాబు, దాసయ్య, వెంకటేశ్వరరావు, అచ్చుతరావు, రామకృష్ణ, అనసూయ, గౌతమి, సీత, మణి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి వీల్ చైర్ అందజేత

**ప్రజాపక్షం/భద్రాచలం :** హోప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రామాలయానికి వీల్ చైర్‌ను అందజేశారు. మహబూబాబాద్‌కు చెందిన ఫౌండేషన్ వారు ఆలయానికి చేరుకుని ఇఓ రమాదేవి చేతులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ వికలాంగుల పట్ల ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్, సిలువేరు హరీష్, కుర్రే శ్రీనివాస్, చెరుకుపల్లి రమేష్, విజ్జగిరి రవితేజ, ఆలయ క్యాంపు అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## ప్రసాద్ స్కీం పనులను పరిశీలించిన దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు





**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలంతో పాటు పర్ణశాల రామాలయ పరిసరాల్లో జరుగుతున్న ప్రసాద్ స్కీం పనులను దేవదాయశాఖ కమీషనర్ హనుమంతరావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ రామయ్య, శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రాచలం చేరుకున్న వారికి గోదావరి వంతెన వద్ద జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలా, ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, దేవస్థానం ఇఓ ఎల్ రమాదేవి ఘన స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీం క్రింది రూ.42 కోట్ల నిధులు కేటాయించగా గత ఏడాది డిసెంబర్‌లో రాష్ట్రపతి ద్రౌపదిముర్మ ఈ పనుల శంఖుస్థాపన చేశారు. పనులు పరిశీలించేందుకు భద్రాచలం వచ్చిన వారు తొలూత పర్ణశాలకు చేరుకున్నారు. అక్కజ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపించకుండా సంబంధిత అధికారులు చూడాలని, ఎలాంటి లోటుపాట్లు దొర్లిని బాధ్యలుగా మారుతారని చెప్పారు. అనంతరం భద్రాచలం చేరుకున్నా బృంధం రామాలయ పరిసర ప్రాంతాల్లో జరిగే అభివృద్ధి పనులతో పాటు శ్రీరామ నవమి పనులను పరిశీలించారు. రంగనాయకుల గుట్టపైకి చేరుకున్ని అక్కడి నుండి వ్యూ చూశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం భద్రాచలం రామాలయాభివృద్ధి కొరకు వెచ్చించిన నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని, రామకార్యం నిర్విఘ్నంగా సాగేందుకు అంతా కృషి చేయాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని శ్రీరామనవమికి వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేయాలని, రోడ్లపై మ్యాట్‌లు వేయాలని, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ వారికి ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలోని స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇఓ రమాదేవి వారిని ఆలయం తరుపున సత్కరించి జ్ఞాపికను బహుకరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### జాతీయ సదస్సులో పాల్గొన్న

## ఖమ్మం యూనివర్సిటీ విద్యార్థులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వరంగల్ లో జరిగిన జాతీయ సదస్సులో ఖమ్మం కాకతీయ యూనివర్సిటీ పిజి కళాశాల మేనేజ్‌మెంట్ విద్యార్థులు పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డైరెక్టర్ మాదాసి కనకయ్య ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ సదస్సులో ఖమ్మం ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సదస్సులో ఫ్రింట్టెక్ ఎవల్యూషన్ ఇన్ ఫైనాన్షియల్ సర్వీస్ ఇన్ ద డిజిటల్ ఏజ్ అనే అంశంపై ఖమ్మం యూనివర్సిటీ పిజి కళాశాల కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఎస్‌కె అప్సన్, ఎస్‌కె రుక్సానా, వై. సౌమ్య, ఎం. కృష్ణవేణి, కె. హేమచంద్ర, మధుబాబు లు పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. విద్యార్థులను, వీరికి సహకరించిన కళాశాల అధ్యాపకులు డా।। ఎన్. రవిబాబు, లక్ష్మి హరతి లను ప్రిన్సిపల్ డా।। చేకూరి రవికుమార్, హెచ్‌వోడి టి. గోపి, అధ్యాపకులు అభినందించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హైదరాబాద్ యూనివర్సిటీ కామర్స్ విభాగాధిపతి ప్రోఫెసర్ శ్రీనివాస్, వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ సుంకర జ్యోతి లు పాల్గొని మాట్లాడారు.ప్రపంచీకరణలో ఆధునీక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. బ్యాంకిం గ్ రంగం పూర్తిగా డిజిటలైజేషన్ అయిందన్నారు. రాబోయే రోజుల్లో జీరో బడ్జెట్ ఆర్థిక లావాదేవీలు సాగించవచ్చునన్నారు. ప్రతిభ కనబర్చిన ఖమ్మం పిజి కళాశాల విద్యార్థులకు మెమోంటోలను అందజేశారు.

### కమ్యూనిస్టులను విమర్శించేస్థాయి

## మంత్రి పొంగులేటి అనుచరులకు లేదు..



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులలో కమ్యూనిస్టులను విమర్శించే స్థాయి మంత్రి శ్రీనివాస్ రెడ్డి అనుచరులకు లేదు, కమ్యూనిస్టులను విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మడి వేసినట్లే అని సిపిఐ యం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు నూపా భాస్కర్, సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్‌లు అన్నారు. ములకలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూటకో పార్టీ రోజుకో పార్టీ కండువా కప్పుకునే వాళ్ళు కమ్యూనిస్టులను విమర్శించడమంటే దెయ్యాల వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. సొంత స్థలాలు వదిలి ఆర్అండ్‌బి నిబంధనలను తుంగలో తొక్కి భవానాలు నిర్మిస్తూ స్వార్థ ప్రయోజనాల కోసం అభివృద్ధికి అడ్డుపడుతున్న వారెవరో మండల ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ములకలపల్లి మండలంలో అనేక భూ పోరాటాలు నిర్వహించి వేల ఎకరాల భూమిని పేదలకు పంచడంలో కమ్యూనిస్టు పార్టీల చరిత్ర ఘనమైనదని పేదలకు ఇళ్ల స్థలాలు సాధనలో కమ్యూనిసట్లు పోరాటాలు ఉన్నాయని ఈ పోరాటంలో అనేక కమ్యూనిస్టు నాయకులపై కేసులు, జైలు జీవితాలు, నిర్భంధాలు ఎదుర్కోవడంలో తమ జీవితాలను ప్రజల కోసం త్యాగం చేసినటువంటి నాయకులు కమ్యూనిస్టు పార్టీలలో ఉన్నారని ఈ చరిత్ర తెలియని కొంత మంది కళ్ళులేని కబోదులు అవాకులు చవాకులు పేలుతున్నారని రోడ్డు విస్తరణలో భూమి కోల్పోయే నిజమైన చిరు వ్యాపారులు చాలా తక్కువ మంది ఉన్నారని ఈవిషయంపై బహిరంగ చర్చకు సైతం సిద్ధమని సవాలు విసిరారు. ఈకార్యక్రమంలో నాయకులు వూకంటి రవికుమార్, నిమ్మల మధు, అనుమోల సాయి, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 42 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, పలువురు నాయకులు పాల్గొన్నారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్‌టిఆర్ టిడిపి పార్టీని స్థాపించి బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో టిడిపి పార్టీ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. టిడిపి కార్యాలయానికి బిజెపి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోదరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. పలువురిని సన్మానించారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేతినేని హరిష్‌చంద్ర, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదానికి చోటు లేదు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మంజిల్లాలో మతోన్మాదానికి చోటు లేదని ప్రజాస్వామ్య వాదులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో కుల, మత తారతమ్యాలు లేకుండా జీవించే వాతవరణాన్ని కమ్యూనిస్టులు కల్పించారన్నారు. అటువంటి వాతావరణాన్ని విచ్చిన్నం చేసే చర్యలకు బిజెపి దిగుతుందన్నారు. మతోన్మాద రాజకీయాలు జిల్లాలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య వాదులపై ఉందన్నారు. జిల్లాలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని నాలుగు రోజులకు ఒకసారి నీటిని అందిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో తాగునీటి సమస్య ఉత్పన్నమైందన్నారు. జిల్లాలో పరిశ్రమలు కార్మికులు ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఖమ్మం కేంద్రంగా ఈఎస్‌ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్నారు. తీగల బ్రిడ్జి, ఆర్‌సిసి వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల పరిధిలోని మర్కోడు, జిన్నేలగూడెం, ఆళ్లపల్లి, గుండాల గ్రామాల్లోని ఆర్సిఎం, సిఎస్‌ఐ, పెంతుకోస్తు దేవాలయాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆర్సిఎం విచారణ గురువు ఫాదర్ కూరపాటి యాకోబు, సిఎస్‌ఐ పాస్టర్ గుజ్జర్లపూడి ఏసుపాదం, ఫెలోషిప్ అధ్యక్షులు వర్మ అశోక్‌లు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏసు ప్రభు సిలువ వేయబడిన రోజున శుభ శుక్రవారం వేడుకలను క్రైస్తవులు పురవీధుల గుండా బహిరంగ సీల్వ మార్గం, సీల్వారాధన, సీల్వపై పలికిన 7 మాటలను క్రైస్తవ భక్తులకు వివిధ చర్చులలోని బోధించారు. ఏసు ప్రభు శుక్రవారం సిలువ వేయబడిన శనివారం తెల్లవారుజామున మృత్యుంజయుడై పురుద్దాన ఏసుప్రభు వేడుకలను క్రైస్తవ విశ్వాసులు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మేరీ శాంతి, దామరిస్, స్వర్ణ, జ్యోతిర్మయి, యానిమేటన్ ప్రభాకర్, సంఘ నాయకులు కర్కపల్లి నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, నలిపిది కన్నయ్య, నిట్ట ప్రవీణ్, కర్కపల్లి సుధాకర్, చిరంజీవి, దాసు, అబ్బాస్, గాడిదల బాబు, స్వామిదాస్, సులోచన, మనమ్మ, బయమ్మ, కౌసల్య, చిట్టెమ్మ, సుజన, సుజాత, విజ్జమ్మ, మౌనిక, సంగీత, రాజీవ్, మంగ, అన్నపూర్ణ, లలిత, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వమానవాళికి శాంతి మార్గం చూపిన యేసుక్రీస్తు



**-విద్వేషాలు లేని సమాజ స్థాపనకు కృషి చేయాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా**

**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** విశ్వమానవాళికి శాంతి మార్గం చూపిన యేసుక్రీస్తు ప్రపంచానికే ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా కోరారు. శుభ శుక్రవారాన్ని పురస్కరించుకొని పట్టణ పరిసర మండలాల్లోని చర్చీలను సందర్శించి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్వేషాలు లేని సమాజ స్థాపనకు క్రైస్తవ మిషనరీలు, అనేక స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని, వీరికి ప్రతిఒక్కరూ సహకారం అందించాలని కోరారు. ప్రజల కోసం తన ప్రాణాలు అర్పించిన సందర్భంగా జరుపుకునే శుభ శుక్రవారం దినాన్ని క్రైస్తవ కుటుంబాలు ఘనంగా జరుపుకోవాలని, నేలపై రోజులపాటు సమాజహిత కోసం, యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ క్రైస్తవ సోదరులు ఉపవాసాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వి.పూర్ణచందర్‌రావు, పరమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ సత్తుపల్లి డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/సత్తుపల్లి రూరల్:** నిరంతరం విద్యార్థుల కోసం పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ తెలిపారు. స్థానిక జేవియర్ కళాశాల నందు నిర్వహించిన ఎస్ఎఫ్ఐ సత్తుపల్లి డివిజన్ మహాసభ నందు ప్రవీణ్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అనేక విద్యార్థి సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతర పోరాటం చేస్తుందని, సత్తుపల్లి, పెనుబల్లి, తల్లాడ, కల్లూరు లాంటి మండలాల్లో అనేక విద్యార్థి సమస్యలను ఎస్ఎఫ్ఐ పరిష్కరించిందని, ప్రశ్నించే ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా బెజవాడ సాయి శేషు, వర్థిబోయిన యశ్వంతులను, డివిజన్ సహాయ కార్యదర్శులుగా వెంకటేశ్వర రెడ్డి, కొర్ర తిరుమల్, నేహా రెడ్డి,డివిజన్ ఉపాధ్యక్షులు గా మదన్, తేల్లూరి వెంకటేష్, లాస్య లను ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ డివిజన్, మండల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రతిష్ఠామహోత్సవ పూజలు





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని నాల్గవ డివిజన్ కైకొండాయిగూడెం రోడ్డులో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ అంకమ్మ, శ్రీ మహాలక్ష్మ మ్మ, శ్రీమద్దిరావమ్మ, ముత్యాలమ్మ , నాగేంద్ర స్వామి దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా శుక్రవారం రెండో రోజు గణపతి పూజ, పుణ్యావాచనం, పంచ గవ్యారాధన, వాస్తుపూజ, వాస్తు హోమం, క్షీరాభిషేకం, హోమాలు, నవగ్రహ హోమాలు బ్రహ్మశ్రీ బాదంపూడి రామ లింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో భక్త జన సందోహం నడుమ ఘనంగా నిర్వహించారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రతిష్ట విగ్రహాలకు క్షీరాభిషేకం, పూజలు నిర్వహించారు. శనివారం విగ్రహాలను ప్రతిష్టించనున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దండా జ్యోతిరెడ్డి, నాగండ్ల కోటేశ్వరరావు, తేజవత్ హుస్సేన్, ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్ము భాస్కర్‌రావు, ప్రధాన కార్యదర్శి సూరంశెట్టి నర్సింహారావు, కోశాధికారి గుండోజు రామాచారి, ఉపాధ్యక్షులు రాంబాబు, యలమందల రామారావు, దంతాల కేశవులు, మట్టపల్లి నాగేశ్వరరావు, పాపారావు, రమేష్‌బాబు, రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిలువ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



**ప్రజాపక్షం/సత్తుపల్లి టౌన్:** గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలో ఆర్సిఎం చర్చ్ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన శిలువ యాత్రలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిలువ యాత్రలో శిలువ మోసి భక్తి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఉపవాస దినాల్లో ఎంత దయ తో... నియమనిష్టలతో ఎదుటి వారిపై ప్రేమతో మెలుగుతారో... ఆ చర్యను ప్రతి రోజూ జీవిత మార్గం లోనుసరిస్తే... ప్రపంచం మొత్తం శాంతి సుఖాలలో వర్ధిల్లుతుంది అన్నారు. ప్రజలందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

# సైన్స్ పట్ల ఆసక్తిని పెంచే విద్యార్థుల విశ్లేషణ



**-31న తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో 62 మందికి స్థానం**
**- సీఈఓ బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి**

**ప్రజాపక్షం/సత్తుపల్లి టౌన్:** సైన్స్ పట్ల ఆసక్తిని పెంచే విశ్లేషణలను విశ్వశాంతి విద్యార్థులు 62 మంది ఆదివారం చేయనున్నారు. తెలుగు వారి ఘనతను గుర్తిస్తున్న తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందినందుకు వీరి ప్రయత్నం చేస్తున్నారు. శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈవో డాక్టర్ బొమ్మ రెడ్డి శ్రీనివాస రెడ్డి పరీక్షించారు. తెలుగువారి ఘనతను నమోదు చేసి వాటిని విశ్వవ్యాప్తం చేసేందుకు ఏర్పడిన సంస్థ "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్" అని ఆ సంస్థ సీఈఓ డాక్టర్ శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో గల మేధావులు, కవులు, కళాకారులు, విద్యావంతులు, ప్రతిభా పాటవాలను గుర్తించి వాటిని "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ "లో నమోదు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చింతపట్ల వెంకటాచారి ఆధ్వర్యంలో దీనికి కృషి జరుగుతుందన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయం కు చెందిన 62 మంది విద్యార్థులు "శాస్త్రీయ వాస్తవాలు వివరణ " (సైంటిఫిక్ ఫాక్ట్స్ ఎక్సప్లనేషన్ )కు సంబంధించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తమ పేరు కొరకు కొద్ది రోజులుగా కృషి చేస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో అంశం చొప్పున మొత్తం 62 మంది విద్యార్థులు 120 నిమిషాల పాటు ఇందుకు సంబంధించిన దృశ్య రూప వీడియోలతో నిరంతర విశ్లేషణ చేసేందుకు సాధన చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఆఖరి సాధన శుక్రవారం పూర్తి చేశారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పరిశీలకులు, ఆయా సబ్జెక్టులకు చెందిన న్యాయ నిర్ణేతల సమక్షంలో ఈ నెల 31న మరోమారు విద్యార్థులను పరీక్షించి వారి వివరాలను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేయనున్నట్లు బొమ్మ రెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా విద్యార్థుల కృషి ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు వివరించారు.

# టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మసీదు రోడ్డులోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 42వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేసి, స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిమ్మిడీ రాంబాబు, మల్లూరి మోహన్, రాచర్ల మోహన్ రావు, చంద్రశేఖర్, ఉండవల్లి శ్రీకాంత్, చల్లగుళ్ల అప్పారావు,గుత్తా వెంకటేశ్వరరావు, దారా ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తేలూరి ఆడమ్స్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ప్రతిష్టాత్మకంగా జరిగిన సత్తుపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సీనియర్ న్యాయవాది తేలూరి ఆడమ్స్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మార్యా రమేష్ గెలుపొందారు. కోర్టు ప్రాంగణంలో జరిగిన ఎన్నికల్లో 104 అన్ని న్యాయవాదులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఒక ఓటు చెల్లలేదు. 103 ఓట్లలో ఆడమ్స్ కు 62 ఓట్లు రాగా సిహెచ్ శేషారావు కు 41 ఓట్లు వచ్చాయి. 21 ఓట్ల మెజార్టీతో ఆడమ్స్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది భోగి నాగమల్లేశ్వరరావు తెలిపారు. జనరల్ సెక్రటరీగా పోటీ చేసిన మార్యా రమేష్ కు 55 కోట్లు రాగా శంకర్‌రావుకు 46 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షులుగా మల్లెపూల వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. నూతనంగా ఎంపికైన బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సీనియర్ న్యాయవాదులు సుంకర లక్ష్మణరావు, కృష్ణ ప్రసాద్, జానకి రామయ్య, రామ చంద్రారెడ్డి, బుజ్జి సాహెబ్, ప్రసాద్ రెడ్డి తదితరులు అభినందించారు.

# హిజ్రా వేషదారణలో వీరంగం సృష్టించిన వ్యక్తి

**ప్రజాపక్షం/సత్తుపల్లి రూరల్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారి పై హిజ్రా వేషధారణలో ఉన్న వ్యక్తి వీరంగం సృష్టించాడు. మధ్యం మత్తులో వాహనాలను ఆపుతు వీరంగం చేశాడు. పోలీస్ లు అక్కడికి చేరుకున్నప్పటికి మధ్యం మత్తులో ఉన్న వ్యక్తి వాహనదారులను దుర్భాషలాడుతూ ఉండటం తో సిబ్బంది అతన్ని మందలించి స్వగ్రామానికి పంపి వేశారు. పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారిపై హిజ్రా వీరంగం చేయటం తో అటుగా వచ్చే వాహనదారులు కొద్దిసేపు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# వాహనాల రక్షణకు రేడియం స్టిక్కర్లు వేసుకోవాలి

**-రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి**
**-వైరా ఎంవిఐ వరప్రసాద్**



**ప్రజాపక్షం/వైరా:** వాహనదారులు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రాతా నిబంధనలు పాటించాలని ప్రతి వాహనాలకు సేఫ్టీ కోసం రేడియో స్టిక్కర్లు వేసుకోవాలని, సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని వైరా మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ రేడియం స్టిక్కర్ వలన రాత్రిపూట వాహనాలు కనిపించడం జరుగుతుందని, ప్రమాదాల నివారణకు ఉపయోగపడతాయని, వాహనదారులందరూ తప్పనిసరిగా వారి వాహనాలకు సరైన ఫిట్‌నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలన్నారు. అలాగే ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు పరిమితికి మించి ఓవర్ లోడ్ చేయకూడదన్నారు. ఆటో రిక్షాల్లో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించవద్దని, గూడ్స్ వాహనాల్లో ప్రయాణీకులను ఎక్కించవద్దని, ప్రతిఒక్కరూ వారి వాహనాలను కండీషన్‌లో ఉంచుకవోడంతో పాటు ఆ వాహనాలకు కావాల్సిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. వాహనదారులందరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారణకు కృషి చేయాలని అన్నారు. మద్యం త్రాగి వాహనాలు నవపవద్దని వరప్రసాద్ తెలిపారు.

# కొండకొడిమలో గుడ్‌ఫ్రైడే వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం కొండకొడిమ గ్రామ సమీపంలోని కల్వరి కొండపై గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సంఘస్తులు క్రీస్తు సిలువ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి కల్వరి కొండ వరకు క్రీస్తు వేషధారణతో సిలువ మార్గాన్ని ఎత్తుకొని పాదయాత్ర నిర్వహించారు. ప్రతిఒక్కరూ క్రీస్తు మార్గాన్ని అనుసరించి శాంతియుతంగా మెలగాలని కోరారు. క్రీస్తు బోధనలు ఎంతో విలువైందని అన్నారు. సమాజంలో చెడును తొలగించి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా క్రీస్తు సిలువ మార్గం వద్ద క్రైస్తవ ఉపవాస దీక్షలు విరమించి ప్రార్ధనలు నిర్వహించారు. కల్వరి కొండ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కోరారు. ప్రార్ధనలు అనంతరం వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ప్రసాద్, కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి దానియేలు, మాజీ సర్పంచ్ దారా వెంకటి, జాన్‌పాల్, యూత్ సభ్యులు జాకోబ్, దారా ప్రసాద్, గోపి, రాధాకృష్ణ, ముక్తమాల ప్రసాద్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

# ముస్లిం యూత్ కమిటీ ఎన్నిక

**యూత్ అధ్యక్షుడిగా షేక్ మొహమ్మద్ రిజ్వాన్**





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని హజరత్ అలీ ఇబ్నేతాలిబ్ మసీదులో శుక్రవారం ముస్లీం యూత్ కమిటీ ఎన్నికపై యువకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలకు ఆర్థిక సాయం, ఖబరస్తాన్‌లో పెరిగిన మొక్కలను తొలగించి అభివృద్ధి చేయు విషయాలతో పాటు తదితర అంశాలను చర్చించారు. అనంతరం ముస్లీం యూత్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. వైరా మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడిగా షేక్ మొహమ్మద్, రిజ్వాన్, ఉపాధ్యక్షుడిగా షేక్ ఖలీల్, గౌరవ ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ రహీం, ఖురేషి, కార్యదర్శిగా పఠాన్ యాకూబ్ జాని, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలుగా షేక్ సలీం, షేక్ నయీంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగు మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో ఉన్న యూత్ సభ్యుల ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఆ వార్డుల్లో వారు చేయాల్సిన పనులపై దిశనిర్దేశం చేశారు. భవిష్యత్తులో యువకులందరూ ఏకతాటిపై నిలబడి ముస్లీం సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ 42వ ఆవిర్భావ వేడుకలు వైరా మండల అధ్యక్షులు కిలారి సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు ఒక్కరికి ఒక్కరు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోప్రజల ఆత్మ గౌరవం నినాదాన్ని చాటిచెప్పిన నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. రాజకీయాల్లో అడుగుపెట్టి ఇదే రోజు 1982లో తెలుగు దేశం పార్టీని స్థాపించిన తెలుగు ప్రజలకు అండదండగా ఉంటానని ఎస్సీలకు, బిసిలకు, మైనార్టీలకు అధికారాన్ని తీసుకొని వచ్చిన మహానీయుడు ఎన్‌టిఆర్, అటువంటి నాయకుడు చేతుల మీదుగా ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఈనాటికి 42 సంవత్సరాలు అయినా అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల సేవ చేస్తున్న పార్టీ టిడిపి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణయ్య, ప్రదీపు రామకృష్ణ, స్రవతి, సావిత్రి, ఉషారాణి, మోతుకూరి వెంకటేశ్వరరావు, పూర్ణచంద్రరావు, మధుసూదన్‌రావు, రమేష్, పూర్ణయ్య,అప్పారావు, బాణాల వెంకటేశ్వర్లు, వెంకటశ్రీనివాసరావు, బోయినపల్లి శ్రీను పాల్గొన్నారు.

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ




**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో బ్రాహ్మణపల్లికి చెందిన కాంగ్రేస్ నాయకులు ఫనితి శ్రీనివాసరావు, ఫణితి వెంకటేశ్వరరావు గుడ్‌ఫ్రైడే సందర్భంగా సిలువ మోస్తూ ర్యాలీగా వస్తున్న వారికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ శాంతి మార్గంలో ప్రయాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# శాంతి మార్గంలో ముందుకు పోవాలి

**–డాక్టర్ కాపా మురళీకృష్ణ**




**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా సిలువ మార్గం చేసే క్రిస్టియన్ సోదరీ, సోదరీమణులకు, పిల్లలకు లయన్స్‌క్లబ్ వైరా గ్రేట్ విజన్ అధ్యక్షురాలు లయన్ వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ శాంతి మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వుంద్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్, మరికంటి శివ, ఉయ్యూరి రమక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సజీవ సిలువ మార్గం



**ప్రజాపక్షం/కామేపల్లి:** మండల పరిధిలోని కొత్తలింగాల విచారణ గురువులు మారియో ఆధ్వర్యంలో పవిత్ర శుక్రవారం సజీవ సిలువ మార్గంను ఘనంగా నిర్వహించారు. యేసు క్రీస్తు సమస్త ప్రజల పాపాలను కడిగేసేందుకు తన రక్తాన్ని చిందించి సిలువ వేయబడ్డారు. 14 పవిత్ర స్థలాల వద్ద క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. విచారణ గురువులు మారియో గ్రామ పుర విధుల్లో సిలువను మోస్తూ చర్చికి చేరుకున్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రార్ధనలలో క్రైస్తవ సోదరులు భారీగా పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఈకార్యక్మంలో తిప్పారపు సుందర్‌రావు, రమేష్, హెచ్చు, భాస్కర్, రాంబాబు, టి జమలమ్మ, రేణుక, గుండ్ల, రమేష్, విజయమ్మ, కుమారి, నిర్మల, రాజేష్, ప్రశాంతి, ఎన్ బాబు, నాగులు, సులోచన, జి ప్రతాప్, విజయ్, వినయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.